## క్లుప్తంగా

### నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**హన్మకొండ:** కాజీపేటలోని పలు ప్రాంతాల్లో ఈనెల 12న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ జి.సాంబరెడ్డి తెలిపారు. దర్గా, హౌసింగ్ బోర్డు కాలనీ, బియాబానీ నగర్, గాంధీనగర్, బీజేపీ క్వార్టర్స్ ప్రాంతాల్లో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

### కేయూలో గ్రంథాలయ దినోత్సవం

**కేయూ క్యాంపస్:** గ్రంథాలయ పితామహుడు డాక్టర్ ఎస్ఆర్.రంగనాథన్ 132వ జయంతి సందర్భంగా సోమవారం మధ్యాహ్నం కేయూలోని కేంద్ర గ్రంథాలయంలో లైబ్రేరియన్స్ డేను నిర్వహించనున్నట్లు కాకతీయ యూనివర్సిటీ లైబ్రరీ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొండల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణమాచార్య ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ గ్రంథాలయ సంస్థ వరంగల్ శాఖ, కేయూ కేంద్ర గ్రంథాలయం లైబ్రరీ సైన్స్ డిపార్టుమెంట్ సంయుక్తంగా నిర్వహించనున్న కార్యక్రమానికి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

### నేడు రైల్వే డీజిల్‌షెడ్ ఎదుట ధర్నా

**కాజీపేట రూరల్:** రైల్వే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కాజీపేట రైల్వే డీజిల్ లోకోషెడ్ ఎదుట రైల్వే మజ్దూర్ యూనియన్ డీజిల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించనున్నట్లు బ్రాంచ్ ప్రెసిడెంట్ జానీమియా, సెక్రటరీ పి.వేదప్రకాష్ తెలిపారు. రైల్వే కార్మికులకు పాత పింఛన్ అమలు చేయాలని, 18 నెలల పెండింగ్ డీఏ ఎరియర్స్ చెల్లించాలని, 8వ పే కమిషన్ వెంటనే ఏర్పాటు చేయాలని, డీజిల్ షెడ్‌లో ఖాళీలను భర్తీ చేయాలని నిరసన తెలపనున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

### బాలరాజుకు డాక్టరేట్



**కేయూ క్యాంపస్:** కాకతీయ యూనివర్సిటీలో స్టాటిస్టిక్స్ విభాగం పరిశోధకుడు బాలరాజు కొడగానికి యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. టూట్స్ ట్రాఫికింగ్ అప్లైయిడ్ టూ స్టాపింగ్ రూల్ ప్రాబ్లెమ్స్ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి బాలరాజుకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి నర్సింహచారి తెలిపారు. రిటైర్డ్ ప్రొఫెసర్ రాజేంద్రప్రసాద్ పర్యవేక్షణలో బాలరాజు తన పీహెచ్‌డీ పూర్తిచేశారు.

### నాలాలపై ఆక్రమణలను కూల్చివేయాలి

**కాశిబుగ్గ:** నగరంలోని నాలాలపై ఆక్రమణలను కూల్చివేయాలని చిన్నవడ్డేపల్లి చెరువు ఆక్రమణ ఏరియాల పరిరక్షణ సొసైటీ అధ్యక్షుడు పెరుమాళ్ల లక్ష్మణ్ డిమాండ్ చేశారు. కాశిబుగ్గలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోజురోజుకు నగరంలో నాలాలు కబ్జాకు గురవుతున్నాయని అన్నారు. దాంతో వర్షాకాలంలో వరద నీరు ఎటువెళ్లక రోడ్లపైకి చేరుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సమావేశంలో సొసైటీ సభ్యులు పోతన వెంకటేశ్వర్లు, క్రాంతికుమార్, హరినారాయణ, నగేష్‌కుమార్ పాల్గొన్నారు.

### బండి సంజయ్‌కి సన్మానం



**మడికొండ:** మడికొండలోని శ్రీసత్యసాయి గార్డెన్‌లో హుజూరాబాద్ ఏసీపీ శ్రీనివాస్ కుమార్తె వివాహం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హాజరయ్యారు. ఈమేరకు ఆయనను బీజేపీ స్థానిక నాయకులు కలిసి సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు పొనగోటి వెంకట్‌రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావుల కిషన్, కుసుమ సతీష్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం మహేందర్, ఎలగొండ శివ, గడ్డం కిరణ్, ధనుంజయ్, దారంగుల రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

### జర్నలిస్ట్ కుటుంబాన్ని ఆదుకోవాలి

**వరంగల్ చౌరస్తా:** ఆర్థిక పరిస్థితులు తాళలేక ఆత్మహత్య చేసుకున్న జర్నలిస్ట్ యోగిరెడ్డి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐఎఫ్‌డీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున కోరారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి, రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి డబుల్ బెడ్రూం ఇల్లు ఇవ్వాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

### ఆటో డ్రైవర్లకు అవగాహన

**కాజీపేట రూరల్:** కాజీపేట జంక్షన్‌లోని రైల్వే ఆటోస్టాండ్ ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై ఆర్‌పీఎఫ్ పోలీసులు ఆదివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కాజీపేట రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎం.సంజీవరావు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు రైల్వేస్టేషన్ ఎదుట అడ్డదిడ్డంగా రాంగ్‌పార్కింగ్‌లో ఆటోలను నిలిపరాదని అన్నారు. ప్రయాణికులతో మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. అనుమానాస్పద వస్తువులు, వ్యక్తులు కనిపిస్తే రైల్వే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో రైల్వే పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠాపన



బోనంతో మైసమ్మ ఆలయానికి వెళ్తున్న మహిళలు, భక్తులు



గుడికి బయలుదేరిన పోతరాజు వేషధారులు, స్థానికులు

**ఖిలా వరంగల్:** వరంగల్ కరీమాబాద్ రోడ్డులో ఆదివారం ఉదయం మైసమ్మ, పోతలింగన్న విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో వేదపండితుడు భాస్కరాచార్యులు, రుత్వికులు నేతృత్వంలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి విగ్రహాలను ప్రతిష్ఠించారు.

**విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ఠ**

గణపతి పూజ, ప్రాత రౌపాసనం, స్థాపిత దేవతాయజనం, వాస్తు పర్యగ్నీకరణ, గర్తన్యాసం, నవరత్న న్యాసనాలు, మంగళ వాయిద్యాల మధ్య యంత్రాలు, విగ్రహాల స్థాపన జరిగింది. అనంతరం విగ్రహాలకు ప్రాణప్రతిష్ఠ కుంభం, దృష్టిస్థాపం గోదర్శనం, జయాదయ పూర్ణాహుతి నిర్వహించారు. కార్యక్రమంలో వొగిలిశెట్టి అనిల్‌కుమార్, గోనెల రాంప్రసాద్, కొమ్మిని రాజేందర్, కోదాటి శ్యాంసుందర్, కోరె కృష్ణ, మేడిది మధుసూదన్, శివమూర్తి, వొగిలిశెట్టి సంజీవ్, రాములబాబు, వొగిలిశెట్టి ప్రవీణ్, సంతోష్‌కుమార్, వేముల రాధాకృష్ణ, గడ్డం రమేష్, మాటేటి నరేందర్, వెంకటస్వామి, సంపత్, కొమ్మిని సురేష్, వంగరి సురేష్, భక్తులు పాల్గొన్నారు. మైసమ్మ, పోతలింగన్న విగ్రహాల ప్రతిష్ఠాపన సందర్భంగా ఆదివారం సాయంత్రం బోనాల పండుగను నిర్వహించారు. ఉత్సవ కమిటీ బాధ్యుల ఆధ్వర్యంలో భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

### అశోకకాలనీలో ప్రసన్నాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన



విగ్రహ ప్రతిష్ఠాపన చేస్తున్న కాలనీవాసులు

**హన్మకొండ:** హనుమకొండ అశోకకాలనీలో రామ మందిరం నిర్మాణంలో భాగంగా ముందుగా ప్రసన్నాంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఆదివారం అర్చకుల మంత్రోచ్ఛరణల మధ్య భక్తిశ్రద్ధలతో కాలనీవాసులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కాలనీవాసులు విరాళాలు సేకరించి మందిర నిర్మాణానికి స్థలం కొనుగోలు చేసి రామ మందిర నిర్మాణాన్ని చేపట్టారు. విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో దేవాలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు రాజిరెడ్డి, అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి కృష్ణారెడ్డి, కాలనీ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యత, సమగ్రతకు 'హర్ ఘర్ తిరంగా'



ర్యాలీలో పాల్గొన్న రావు పద్మ, తదితరులు

**హసన్‌పర్తి:** ప్రజల్లో ఐక్యత, సమగ్రతను పెంపొందించానికి హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు. పార్టీ జిల్లా యువ మోర్చా ఆధ్వర్యంలో భీమారం నుంచి కేయూ 2వ గేట్ వరకు భారీ జెండాతో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వారిని స్మరించుకునేందుకు, ప్రజల్లో దేశభక్తిని పెంపొందించడానికి హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజలు తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు తీగల భరత్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు తరుణ్‌రెడ్డి, దయాకర్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు రత్నలక్ష్మి, నాయకులు గొర్రె ఓంప్రకాష్, మహేందర్, దివాకర్, నిఖిల్, హరీష్, రాము, మురళి తదితరులు పాల్గొన్నారు.

### చేనేతను ప్రోత్సహించాలి



**హన్మకొండ అర్బన్:** చేనేత హస్తకళను ప్రోత్సహించి భావితరాలకు అందించాలని 49వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల మానస అన్నారు. నగరంలోని తారా గార్డెన్స్‌లో శ్రీఉషోదయ చేనేత హస్తకళా మేళాను ఆమె ఆదివారం ప్రారంభించారు. చేనేత హస్తకళా మేళా ఈనెల 11 నుంచి సెప్టెంబర్ 10వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మేళాలో మంగళగిరి, పోచంపల్లి, చేనేత కార్మికులు నేసిన చీరలు, కొండపల్లి బొమ్మలు, గ్లాస్ బ్యాంగిల్స్, సారంగపూర్ ఐటమ్స్, జైపూర్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఢిల్లీ, కోల్‌కతా తదితర రాష్ట్రాల కళాకారులు నేరుగా ప్రదర్శనలు, అమ్మకాలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు శనిగర కిశోర్, వరుకోలు మల్లేష్, మండల్ మోహన్, ఫర్‌మాన్, ప్రసాద్ పాల్గొన్నారు.

## మహోన్నత పోరాటాలు చేసింది ఎర్రజెండానే..



నినాదాలు చేస్తున్న నాయకులు, తదితరులు

**వరంగల్:** పీడిత, తాడిత ప్రజానీకం ప్రయోజనాల కోసం మహోన్నత పోరాటాలను ఎర్రజెండాయే చేసిందని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ వరంగల్ జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి అన్నారు. వరంగల్ 3వ డివిజన్ స్టాలిన్‌నగర్‌లో ఆదివారం అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ 50వ పునర్ నిర్మాణ వార్షికోత్సవంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆవిర్భావం నుంచి ప్రజల కోసం అనేక పోరాటాలు చేసినట్లు వివరించారు. ఎర్రజెండా రాజ్యం కోసం వేలాదిమంది ప్రాణత్యాగాలతో నిర్మించబడిన పార్టీ సీపీఐ (ఎంఎల్) అని అన్నారు. కార్యక్రమంలో స్టాలిన్‌నగర్ గౌరవాధ్యక్షుడు ఆర్.ప్రసంగి, జిల్లా నాయకులు జన్ను ప్రవీణ్, ఎస్కే పాషా, జనగాం నాగరాజు, ఏనుగంటి రాజలింగం, సిలువేరు సుస్మిత, పోలెపోయిన శ్రీనివాస్, కంది రవి, పట్టం మొగిలి, కుమార్, శంకరాచారి, సదయ్య, కందాల నీలమ్మ, సంపత్, మనీల, మాలతి, ఉమ, గడ్డం రమేష్, నరేందర్, వినయ్, గౌస్‌పాషా, కనకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### హౌసింగ్ సొసైటీపై అపోహలు వద్దు



**వరంగల్ చౌరస్తా:** పట్టణ ఆర్యవైశ్య మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ పేరుతో 400 మందికి పైగా స్థలాల రిజిస్ట్రేషన్ చేసినట్లు మాజీ మేయర్, సొసైటీ అధ్యక్షుడు గుండా ప్రకాశ్‌రావు తెలిపారు. ఈ విషయంలో ఎలాంటి అపోహలు అవసరం లేదని అన్నారు. రామన్నపేటలోని ఓ ఫంక్షన్ హాల్‌లో హౌసింగ్ సొసైటీ సభ్యుల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ప్రకాశ్‌రావు మాట్లాడుతూ డబ్బులు చెల్లించిన వారిపేరుపై బొల్లికుంట వెంచర్లలో అతి త్వరలోనే కుడా లేఅవుట్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి మాదారపు రాజేశ్వరరావు, ప్రతినిధులు అయిత ప్రసాద్, ముక్తేశ్వర్, అల్లాడి వీరభద్రయ్య, వంగేటి అశోక్, వాసుదేవ్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

## మెట్టుగుట్టపై మహాన్యాస రుద్రాభిషేకం



సామూహిక రుద్రాభిషేకంలో పాల్గొన్న భక్తులు

**మడికొండ:** ఈనెల 5నుంచి సెప్టెంబర్ 2వ తేదీ వరకు శ్రావణ మాసోత్సవాల్లో భాగంగా మడికొండలోని మెట్టు రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం మెట్టు రామలింగేశ్వర స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో సామూహిక మహాన్యాస రుద్రాభిషేకం నిర్వహించారు. అలాగే, సీతారామ చంద్ర స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు చేశారు. పూజా కార్యక్రమాల్లో ఆలయ కార్యనిర్వహణాధికారి శేషుభారతి, శివాలయం చైర్మన్ పైడిపాల రఘుచందర్, అర్చకులు రాగిచేడు అభిలాష్‌శర్మ, పరాశరం విష్ణువర్ధనాచార్యులు, పారుపల్లి సత్యనారాణ శర్మ, ధర్మకర్తలు రొద్ద దయాకర్, బైరి రాజుగౌడ్, దండిగం శ్రీనివాస్, బోగి కేదారి, వస్కుల ఉమ, మాడిశెట్టి జ్ఞానేశ్వరి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కాశిబుగ్గలో పోచమ్మ బోనాలు



కాశిబుగ్గ: బోనాలతో మహిళలు, పూజారులు

**కాశిబుగ్గ:** శ్రావణమాసం సందర్భంగా గ్రేటర్ వరంగల్ 19వ డివిజన్ కాశిబుగ్గలో ఆదివారం పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దప్పుచప్పుళ్ల మధ్య మహిళలు బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని పోచమ్మతల్లికి సమర్పించారు. అనంతరం కోళ్లు, గొర్రెలు, మేకలను అమ్మవారికి బలిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. కుమ్మరి పూజారులు రాజేందర్, కందికొండ కుమారస్వామి, ముప్పారపు ఉపేందర్, కమిటీ అధ్యక్షుడు చింత కృష్ణ, రవీందర్, సుల్తానా సమ్మక్క, నీలం అరుణ, రాజమణి, ఏట శేషగిరి పాల్గొన్నారు.

**25న పోచమ్మ బోనాల జాతర**

**మామునూరు:** ఈనెల 25న సత్యసాయి సమతానగర్ రోడ్డులోని పోచమ్మ బోనాల జాతరను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధి శ్రీనివాస గుప్తా తెలిపారు. ఈమేరకు పోచమ్మ దేవాలయ ప్రాంగణంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులతో కలిసి బోనాల జాతర వాల్‌పోస్టర్ల ఆవిష్కరించారు. 21 కాలనీల అధ్యక్షుడు కర్నె రవీందర్, పూజారి రమణాచారి, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## నగరంలో విచ్చలవిడిగా ఫ్లెక్సీల ఏర్పాటు

**వరంగల్:** పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ ఉత్పత్తులను వాడొద్దంటూ ప్రభుత్వ పాలన యంత్రాంగం విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నప్పటికీ ఆచరణలో అది అమలు కావడం లేదు. రాష్ట్ర పర్యావరణశాఖ మంత్రి కొండా సురేఖ నియోజకవర్గంలో విచ్చలవిడిగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నా అధికారులు చూసీచూడనట్లుగా వదలివేయడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పండుగల సమయంలో ప్రజలకు శుభాకాంక్షలు చెబుతూ అక్కడక్కడ ఫ్లెక్సీలను కాలనీవాసులు ఏర్పాటు చేస్తున్న సందర్భంలో అధికారులు పట్టించుకోక పోవడంపై పెద్దగా విమర్శలు రావడం లేదు. కానీ, జన్మదినం అంటూ నగరంలోని అన్ని ముఖ్య కూడళ్లలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంపై జనం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జన్మదినం రోజున కట్టిన ఫ్లెక్సీలు రెండు రోజులైనా అధికారులు తొలగించకపోవడం విమర్శలకు దారితీస్తోంది. గతంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన ఎంపీ, ఎమ్మెల్యేలకు జరిమానాలు విధించిన కార్పొరేషన్.. ఇప్పుడు ఎందుకు పట్టించుకోవడం లేదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అధికార పార్టీ నేతలకు దగ్గరగా ఉన్నందున ఫ్లెక్సీల ఏర్పాటును పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

## సంక్షిప్తంగా

### చెట్లతోనే పర్యావరణ పరిరక్షణ




**రామన్నపేట:** మొక్కలు, చెట్లు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతాయని ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య అన్నారు. అసెజ్ విశ్వవిద్యాలయ విద్యార్థి స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో 'భూమిని పునరుద్ధరించే ప్రాజెక్ట్'లో భాగంగా నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఆదివారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సారయ్య మాట్లాడుతూ అటవీ, జీవ వైవిధ్యానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మట్టెవాడ ఇన్‌స్పెక్టర్ టి.గోపి, కార్పొరేటర్ దేవరకొండ సురేష్, ప్రిన్సిపాల్ ప్రభాకర్, అసెజ్ విశ్వవిద్యాలయ విద్యార్థి స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ముస్లిం ఫకీర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఉల్ఫత్

**ఖిలా వరంగల్:** ముస్లిం ఫకీర్ బీసీ ఈ -4 సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా శంభునిపేట గిరిప్రసాద్‌నగర్‌కు చెందిన మహ్మద్ ఉల్ఫత్ బాయ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈమేరకు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ సలీమ్, ప్రధాన కార్యదర్శి షేక్ మసూద్‌అలీ నుంచి ఉల్ఫత్ నియామక పత్రాన్ని ఆదివారం అందుకున్నారు.

### ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

**మడికొండ:** ఆధ్యాత్మిక చింతన ద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. 46వ డివిజన్ రాంపూర్‌లో జరుగుతున్న బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రమేష్‌ను కమిటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మునిగాల సరోజన, నాయకులు పిట్టల రమేష్, సదానందం, కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

### రైల్వేస్టేషన్‌లో ప్రయాణికుడి సంధ్యావందనం

**కాశిబుగ్గ:** వరంగల్ రైల్వే స్టేషన్‌లో శనివారం మధ్యాహ్నం ఓ ప్రయాణికుడు సంధ్యావందనం చేస్తున్న ఫొటో 'ఎక్స్'లో వైరల్ అయింది. హైదరాబాద్ నుంచి చెన్నై వరకు ప్రయాణిస్తున్న వేదపండితుడు బ్రహ్మశ్రీ అంగరైకుమార్.. రైలు శనివారం సాయంత్రం వరంగల్ రైల్వేస్టేషన్ మొదటి ప్లాట్‌ఫాంలో ఆగింది. ఈమేరకు ఆయన దిగి సంధ్యావందనం చేశారు. దీన్ని హాయ్ వరంగల్ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. అది చూసిన నెటిజన్లు సంప్రదాయాలు అంటే ఇవేనంటూ ప్రశంసలు కురిపించారు.

### బాధిత కుటుంబానికి పరామర్శ

**మడికొండ:** బీఎస్‌ఆర్‌కే భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం హనుమకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండ గ్రామానికి చెందిన గడ్డం శ్రీనివాస్ కుమారుడు గడ్డం సుధీర్‌కుమార్ అనారోగ్య సమస్యలతో మరణించారు. ఈమేరకు బాధిత కుటుంబ సభ్యులను బీఎస్‌ఆర్‌కేఎస్ నాయకులు ఆదివారం పరామర్శించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అజామొద్దీన్, హనుమకొండ జిల్లా కార్యదర్శి కాశేశ్వరపు రాజేందర్, జిల్లా ప్రచార కార్యదర్శి జేరిపోతుల భిక్షపతి, మడికొండ నాయకులు దువ్వ లింగం, యాకోబు, వస్కుల వెంకటస్వామి, దేవేందర్, కుమారస్వామి పాల్గొన్నారు.

### రహమత్‌పురలో సీసీ రోడ్డు నిర్మాణం

**వరంగల్:** వరంగల్ 21వ డివిజన్ పరిధిలోని రహమత్‌పురలో కార్పొరేషన్ జనరల్ ఫండ్ నుంచి మంజూరు చేసిన రూ.20 లక్షల వ్యయంతో సీసీరోడ్డు నిర్మించనున్నట్లు కార్పొరేటర్ ఫుర్కాన్ తెలిపారు. ఈమేరకు సీసీ రోడ్డు పనులను ఆయన ఆదివారం పరిశీలించారు. రిటైనింగ్ వాల్ శిథిలం కావడంతో కొత్త వాల్ నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం సీసీరోడ్డును పూర్తి చేయనున్నట్లు తెలిపారు. పనులను నాణ్యతతో నిర్మించాలని కాంట్రాక్టర్‌ను కార్పొరేటర్ ఆదేశించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**హన్మకొండ అర్బన్:** కాకతీయ యూనివర్సిటీలో ఎంఏ తెలుగు విభాగం 1997-99వ సంవత్సరం బ్యాచ్ పూర్వ విద్యార్థులు రజతోత్సవ సంబురాలు జరుపుకున్నారు. ఈమేరకు నిట్ సమీపంలో కనిష్క రెస్టారెంట్‌లో ఆదివారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో వారంతా కలుసుకొని ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. తమ యోగక్షేమాలను అడిగితెలుసుకున్నారు.

# అడవిని తలపిస్తున్న ఓసిటీ పార్కు



పిచ్చిమొక్కలతో నిండిఉన్న ఓసిటీలోని పార్కు



వాకింగ్ ట్రాక్ వెంట ఏపుగా పెరిగిన గడ్డి

- పట్టించుకోని అధికారులు
- ఆందోళన వ్యక్తం చేస్తున్న కాలనీవాసులు, వాకర్స్



ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పెరిగిన పిచ్చిమొక్కలు

**కాశిబుగ్గ:** గ్రేటర్ వరంగల్ 19వ డివిజన్ ఓసిటీలోని చిల్డ్రన్ పార్కు పిచ్చి చెట్లు, మొక్కలతో అడవిని తలపిస్తోంది. ఈక్రమంలో పార్కులోకి వెళ్లాలంటేనే భయపడుతున్నారు. విషపురుగుల బెడద అధికంగా ఉందని కాలనీవాసులు, వాకర్స్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కుడా ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన ఓసిటీలో కాలనీవాసుల ఆహ్లాదం కోసం పార్కు ఏర్పాటు చేశారు. ఆ పార్కు నిర్వహణ సరిగా లేక దానిలో పిచ్చిచెట్లు, మొక్కలు ఏపుగా పెరిగి, చెత్తాచెదారంతో దర్శనమిస్తోంది. అడవిని తలపిస్తుండడంతో జంతు కళేబరాలను అక్కడికి తీసుకొచ్చి కుక్కలు తింటున్నాయి. దాంతో పార్కులో దుర్వాసన వస్తోందని కుడా, మున్సిపల్ అధికారులు స్పందించి పార్కులో పెరిగిన పిచ్చి మొక్కలు, వ్యర్థాలను తొలగించాలని కాలనీవాసులు, వాకర్స్ కోరుతున్నారు.

## రూ.3.50 కోట్లతో చెరువు అభివృద్ధి



స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగరాజు

**హసన్‌పర్తి:** రూ.3.50 కోట్ల వ్యయంతో గోపాలపురం చెరువును అభివృద్ధి చేయనున్నట్లు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు తెలిపారు. ఈమేరకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వివరించారు. చెరువును ఎమ్మెల్యే ఆదివారం సందర్శించి స్థానికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి కాలనీవాసులు తీసుకెళ్లారు. వ్యర్థాలతో చెరువులోని నీరు కలుషితం అవుతోందని, దుర్వాసన వస్తోందని తెలిపారు. చెరువు శిఖం కబ్జాకు గురైందని, హైకోర్టు, లోకాయుక్తాలో కేసు నడుస్తోందని ఎమ్మెల్యేకు వివరించారు. చెరువులోని కొంత ప్రాంతాన్ని శ్మశాన వాటికకు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో ప్రజాతంత్ర ఆలోచన వేదిక అధ్యక్షుడు తుపాకుల దశరథం, కార్పొరేటర్ సిరంగి సునీల్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు మణీంధర్ నాథ్, కందుకూరి పూర్ణచందర్, అశోక్, రాజేంద్రప్రసాద్, అనిత పాల్గొన్నారు.

## ఫీజు బకాయిలు విడుదల చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్ఎల్.మూర్తి

**ఖిలా వరంగల్:** స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్.మూర్తి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి నాగరాజు డిమాండ్ చేశారు. వరంగల్ ఉర్సుగుట్టలో ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాలు ఆదివారం జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ హాస్టళ్ల పరిస్థితి అధ్వానంగా తయారైందని ఆందోళన వ్యక్తం చేశారు. కాస్మోటిక్ చార్జీలు పేరుకే తప్ప విద్యార్థులకు ఏమాత్రం సరిపోవడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం గురుకులాలపై కపట ప్రేమ చూపుతోందని ధ్వజమెత్తారు. మెనూ పాటించడం లేదని, పౌష్టికాహారం అందించడం లేదని వాపోయారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు రజనీకాంత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీకాంత్‌వర్మ, సంతోష్, శంకర్, మమత, ప్రశాంత్, గజ్జెల శ్రీకాంత్, పూజ, డామెర్, కిరణ్, చుక్క ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ కెరటం మొగిలయ్య గౌడ్



నివాళులర్పిస్తున్న అసోసియేషన్ నాయకులు

**ఖిలా వరంగల్:** స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన ఉద్యమ కెరటం బత్తిని మొగిలయ్య గౌడ్ అని, ఖిలా వరంగల్ ప్రధాన రోడ్డుకు మొగిలయ్య నామకరణం చేయాలని బార్ అసోసియేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ తీగల జీవన్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఖిలా వరంగల్ పడమరకోట అమరవీరుల స్తూపం వద్ద మోకు దెబ్బ మొగిలయ్య గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొగిలయ్య గౌడ్ 78వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్‌గౌడ్ మాట్లాడుతూ 1946లో స్వాతంత్ర్య పోరాటంలో ఆర్య సమాజ్, జాతీయ కాంగ్రెస్ పార్టీలో మొగిలయ్య గౌడ్ చురుకైన పాత్ర పోషించారని గుర్తు చేశారు. రజాకార్ల పాలనలో జాతీయ జెండాను ఎత్తి తన జాతీయభావాన్ని చాటిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బైరబోయిన ఉమ, మాజీ కార్పొరేటర్ బైరబోయిన దామోదర్, తీగల శ్రీధర్‌గౌడ్, అనంతుల రమేష్, మడిపెల్లి రమేష్, ఉమ్మగాని గణేష్, పోశాల సురేష్, తడక శ్రీను, పోశాల రాజేష్, రవి, ఎల్లాగౌడ్, తిరుమలేష్ రాజు, సతీష్, నరేందర్, సాగర్ల శ్రీనివాస్, గజ్జెల శ్యామ్ పాల్గొన్నారు.